


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజన

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:31 ఎడిటర్: రాపోలు లింగస్వామి 01 -10 -2026 గురువారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00



జ్యోతి ప్రభంజనం



## సంపాదకీయం

# సిరిసిల్లకు ఉరి వేసిన కాంగ్రెస్ సర్కార్

కేసీఆర్ హయాంలో సజావుగా నడిచిన వస్త్ర పరిశ్రమను కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత సంక్షోభంలోకి నెట్టింది. ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వకపోవడం, బతుకమ్మ చీరల తయారీని నిలిపివేసింది. నేత కార్మికుల సంక్షేమ పథకాలను నిలిపివేయడంతో ఆర్థిక ఇబ్బందులతో పలువురు కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడువేల సాంచాల సప్పుడు ఆగిపోయింది. కాంగ్రెస్ సర్కార్ నేతన్నలకు రూ. 60కోట్ల బకాయిలను చెల్లించకుండా వేధిస్తున్నది. నేతన్నల దయనీయ పరిస్థితి ఇలా ఉంటే, సీఎం రేవంత్‌రెడ్డిసిరిసిల్ల పర్యటన పేరుతోకాంగ్రెస్ హడావుడి చేస్తున్నది. రాజకీయ విమర్శలకు పరిమితమైన సీఎం, తమ సమస్యలపై సమాధానం చెప్పాలని నేతలన్నలు కోరుతున్నరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. ఆకలిచావులు, ఆత్మహత్యలతో తల్లడిల్లింది. నేత కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉండేది. ఎన్టీఆర్ మొదలుకుని చంద్రబాబు, వైఎస్ ఆర్,రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి వరకు ఉమ్మడి ఏపీలో ఎంతో మంది ముఖ్యమంత్రులు నేతన్నల కష్టాలను, వారి బలవన్మరణాలను రాజకీయాలకు వాడుకున్నారే తప్ప, ఏనాడూ ఆదుకోలేదు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం, ప్రణాళికలతో నేతన్నల తలరాత మారింది. ఉరిసిల్ల అంటూ పత్రికలు పతాక శీర్షికలు పెట్టిన సిరిసిల్లను మళ్లీ సిరిశాలగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. సిరిసిల్ల నేతన్నల సంక్షేమం కోసం కృషి చేసిన పాలకుడు కేసీఆర్. నేతన్నల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న కేసీఆర్ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రాష్ట్రంలోబీఆర్ఎస్ ప్రభుత్వం తొలి సారిగా కొలువయ్యాక స్థానిక ఎమ్మెల్యే,నాటి మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి హోదాలో కేటీఆర్ సిరిసిల్ల చేనేతల ఆకలిచావులు, ఆత్మహత్యలను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సిరిసిల్ల నేత పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించేలా కృషి చేశారు.కేటీఆర్ కృషి ఫలితంగా 2006 నుంచి పేరుకుపోయిన విద్యుత్తు బకాయిలపై ప్రభుత్వం 50 శాతం రాయితీ ప్రకటించింది. దాంతో నేత పరిశ్రమ కష్టాల సుడిగుండం నుంచి బయటపడింది. అంతేకాకుండా నేత కార్మికుల కుటుంబాలకు 35 కేజీల బియ్యం ఉచితంగా ఇచ్చేలా అంత్యోదయ కార్డులను ఇచ్చింది. నేత కార్మిక మహిళలకు పావలా వడ్డీకే రుణాలను అందజేసింది. స్త్రీ స్వయం శక్తి పొదుపు సంఘాలను ప్రోత్సహించింది. రూ. 350 కోట్ల విలువైన బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చింది.రాజీవ్ విద్యామిషన్ పాఠశాల యూనిఫాంలు, క్రిస్మస్, రంజాన్ సందర్భంగా అందించే వస్త్ర కానుకలకు సంబంధించిన ఆర్డర్లను కూడా సిరిసిల్ల పరిశ్రమకే అందించింది. ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ. 3,313కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ. 20 వేలకు పెరిగేలా చేసింది. తద్వారా నేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలిచావులు పూర్తిగా తగ్గిపోయాయి. అత్యాధునిక ధోబీఘాట్, అంతర్జాతీయ ప్రమాణాలు గల అపరెల్ పార్కును నెలకొల్పింది. అందులో ఐదు వేల నుంచి ఎనిమిది వేలకు పైగా మహిళలు ఉపాధి పొందుతున్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ నెలకొల్పింది. దానితో ఎంతోమంది యువత ఉపాధిపొందుతున్నారు.కేటీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నరేండ్లపాటు సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోయింది. విద్య, వైద్యం ఉపాధి తదితర రంగాల్లో ఆదర్శంగా నిలిచింది. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో 30 వేల పవర్‌లూమ్‌లు ఉండగా వాటిలో 15 వేల వరకు కాటన్ బటన్ ఉత్పత్తి చేయగా, మిగతా 15 వేల పవర్‌లూమ్‌లు పాలిస్టర్ వస్త్రాన్ని ఉత్పత్తి చేసేవి. కాటన్ బట్టల పరిశ్రమకు అనుబంధంగా 26 సైజ్లింగ్‌లు, 130 వరకు చిన్నతరహా డయింగ్ యూనిట్‌లు మనుగడ సాగించేవి. సుమారు 3,000 మంది కార్మికులు ఆటో నడుపుతూ, రవాణా హమాలీలుగా పనిచేసేవారు. కేటీఆర్ విజన్‌తో, ఆధునికతతో కూడిన నాయకత్వంతో సిరిసిల్ల ప్రజల భవిష్యత్తుకు అనుగుణంగా పట్టణాన్ని అన్నిరంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దారు.కేటీఆర్ ప్రత్యేక చొరవ మేరకు ప్రభుత్వం నేతన్న బీమా, వర్కర్ టు ఓనర్ మొదలైన సంక్షేమ పథకాలను అమలు చేసింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చింది. ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల వల్ల సిరిసిల్లలోని నేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలిచావులు కనబడకుండాపోయాయి.అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉన్నపలంగా బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసింది. ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని అతి దారుణంగా దెబ్బతీసింది. దీంతో చిన్న పెట్టుబడితో మగ్గాలను కొని నడిపించుకుంటున్న కార్మికులకు ఉపాధి లేకుండాపోయింది.కనీసం కిరాయిలు కూడా కట్టలేక అవస్థలు పడుతున్నారు. మగ్గాలను అమ్ముకొని ఇతర పనులకు వెళ్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ఆసాములు కూడా రోడ్డునపడ్డారు. వందకు పైగా జోడీలు వేసుకొని 70-80 మందికి ఉపాధి కల్పించిన పలువురు ఆసాములు,నేడు ఆర్డర్లు లేక ఖార్ఖానాలు మూసివేసుకొని కిరాణా దుకాణాలు నడుపుకొంటున్నారు.మరోవైపు ప్రభుత్వం నేతన్నలకు చెల్లించాల్సిన బకాయిలపై నిర్లక్ష్యం వహిస్తున్నది. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న రూ. 60 కోట్లు చెల్లించడంలేదు. అదేవిధంగా నేతన్నలకు నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ. 5.5 లక్షల నేతన్న బీమాకు ప్రస్తుత పాలకులు ఎగ్గొట్టారు.

# భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

**- విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. చుంచుపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృతంగా పర్యటించి భూ రీ సర్వే ప్రక్రియను పరిశీలించడంతో పాటు చుంచుపల్లి తండా ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా చుంచుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సర్వే పురోగతి భూ సరిహద్దుల నిర్ధారణ రికార్డుల పరిశీలనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చుంచుపల్లి గ్రామ పరిధిలో మొత్తం 2 వేల 27 ఎకరాల 30 గుంటల భూమి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భూములతో పాటు వ్యవసాయ భూముల భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూ సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడంతో పాటు సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పాఠశాల తనిఖీ...చుంచుపల్లి తండా ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు విద్యాబోధన పాఠశాల పరిసరాల పరిశుభ్రత మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రగతిని పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేధో వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించి వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అటువంటి విద్యార్థులకు ఇంటి వద్దే విద్యాబోధన అందించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యకు దూరం కాకుండా వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం తాగునీరు పారిశుద్ధ్యం తదితర సదుపాయాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని



కొనసాగిస్తూ విద్యార్థుల ఆరోగ్యం భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయడంతో పాటు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు విద్యా ప్రమాణాలు మౌలిక వసతులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నది ఒక్కటే జీవితం?

కాలం ఒడ్డున మనకిచ్చిన ఒకే ఒక్క పడవ,
దాటాల్సిన సముద్రం ఎంతో?
చేరాల్సిన తీరం ఎక్కడో తెలియని ప్రయాణం.
నిన్న అనేది ఇసుకపై చెరిగిపోయిన అడుగు,
రేపు అనేది ఇంకా పుట్టని ఉదయం,
మన చేతిలో మిగిలేది
ఈ క్షణమనే చిన్న దీపశిఖ మాత్రమే.
దాన్ని ఇతరుల నీడల కోసం ఆర్పేయకు,
నీ అంతరంగపు ఆకాశానికి వెలుగుగా మార్చుకో.
మనసు ఒక మూసివేసిన కిటికీ కాదు,
ఎగరాలని తపించే పక్షికి తెరిచి ఉన్న ఆకాశం.
ప్రేమను గుండెలో పాతిపెట్టకు,
పూవు పరిమళాన్ని దాచుకున్నంత మాత్రాన
వసంతం దాన్ని మరచిపోదు?
కానీ ఆ పరిమళాన్ని ఆస్వాదించే క్షణం మాత్రం
జారిపోతుంది.
కన్నీళ్లు వస్తే సముద్రంలా ఉప్పొంగు,
నవ్వొస్తే ఆకాశంలా విరబూడు,
ఎందుకంటే జీవితం
భావాలను దాచుకునే గది కాదు
అనుభూతులను వెలిగించే
దీపాల పండుగ.
నీ కలలు నీ గుండెలో నాటిన విత్తనాలు,
భయాలనే నీటితో వాటిని ఎండబెట్టకు,
ధైర్యంతో తడిపితేఒక రోజు
నీ ఆకాశాన్నే తాకే అడవులవుతాయి.
ఎవరికి నచ్చాలని జీవించకు?
నీ ఆత్మకు అద్దంలా నిలిచే జీవితం గడుపు,
ఎందుకంటే చివరికిప్రపంచం చప్పట్లు కాదు



నీ నిశ్శబ్దమే నీ జీవితానికి సాక్ష్యం చెబుతుంది.
ఉన్నది ఒక్కటే జీవితం?
దాన్ని గడపకుదాన్ని అనుభవించు.
దాన్ని మోయకుదాన్ని ఆలింగనం చేసుకో.
నీ కథకు చివరి పేజీ ఎప్పుడు మూసుకుపోతుందో తెలియదు,
కాబట్టి?ప్రతి పేజీని ప్రేమతో రాయండి.
రచన : ఆర్.కె.రెడ్డిగోగులపల్లి, నెల్లూరు జిల్లా.

# ఆలోచన కాదు.. మనసుపై భారం

ఆలోచించడం మంచిదే?
మనసు మాట వినేంతవరకూ?
కానీ అదే ఆలోచననీ కళ్లలో నిద్రను దోచేస్తే?



నిశ్శబ్దంలో కూడానీ గుండెను ప్రశ్నలతో గుచ్చేస్తే?
జరిగిపోయిన నిన్నటిని
మళ్లీ మళ్లీ నీ ముందుంచితే?
రాని రేపటి భయాలతోఈరోజు చిరునవ్వును చంపేస్తే?
అది ఇక ఆలోచన కాదు?
నీ మనసుపై నువ్వే వేసుకున్న భారం?
ఎవరూ చూడని కన్నీటిని
నీ ఒంటరితనంలో నువ్వే తుడుచుకుంటూ?
ఎవరూ అడగని ప్రశ్నలకు
నీ గుండెతోనే సమాధానాలు వెతుకుతూ?
ఎన్నో రాత్రులునిద్రకన్నా ఆలోచనలతో గడిపావు?
ఎన్నో ఉదయాలుప్రశాంతతకన్నా బాధతో మేల్కొన్నావు?
జరిగినదాన్ని మార్చలేవని తెలిసినా
దాన్నే తలచుకుని నిన్ను నువ్వే శిక్షించుకున్నావు?
రాని రేపు నీ చేతుల్లో లేదని తెలిసినా
దాని భయాన్ని ఈరోజు గుండెలో మోశావు?
కొన్ని ప్రశ్నలకు సమాధానాలు అవసరం లేదు?
కొన్ని బాధలకు కారణాలు వెతకాల్సిన అవసరం లేదు?
కొన్ని మనుషులను వదిలేయాలి?
కొన్ని జ్ఞాపకాలను నిశ్శబ్దంగా నిద్రపోనివ్వాలి?
ఎందుకంటే?
మనసుకు కూడా ఒక హద్దు ఉంటుంది?
భరించడానికి కూడా ఒక చివరి అంచు ఉంటుంది?
అక్కడి నుంచి కన్నీరు కాదు?
ప్రశాంతత కోసం ఒక చిన్న కోరిక మాత్రమే మిగులుతుంది?
కాబట్టి ఆలోచించు?కానీ నీ మనసును కోల్పోయేంతగా కాదు?
గుర్తు చేసుకో?
కానీ నిన్నటిలోనే జీవించేంతగా కాదు?
నీ గుండెకు కాస్త విశ్రాంతినివ్వు?
నీ కన్నీళ్లకు కాస్త నిశ్శబ్దాన్నివ్వు?ఎందుకంటే జీవితం
ప్రతి ప్రశ్నకు సమాధానం వెతకడం కాదు?
కొన్ని భారాలను దించి?
మనసారా ఊపిరి పీల్చుకోవడం కూడా?జీవించడమే.
రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# ఎండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 10 రోజుల గడువు

కొందుర్గ్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి సందర్శించి, తహసీల్దార్ మరియు సిబ్బందితో వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి పెండెన్సీ, రీ-సర్వే పనుల పురోగతి, మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ దరఖాస్తుల స్థితిగతులు, ఎఫ్-లైన్ పిటిషన్ల పరిష్కారంపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించి,నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ మరియు సిబ్బందిని ఆదేశించారు.సమీక్షించిన అన్ని అంశాల్లో ఉన్న పెండెన్సీలను 10 రోజుల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని,ప్రతి అంశంపై తీసుకున్న చర్యలు,సాధించిన పురోగతిపై సమగ్ర కంప్లయన్స్ నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# రోబోటిక్ సాంకేతికతతో మెరుగైన వైద్య సేవలు

### యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినయ్ కుమార్

జ్యోతి ప్రభంజనం,కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30: గత 35 సంవత్సరాలుగా యశోద ఆసుపత్రి ప్రజలకు ఆధునిక వైద్య సేవలను అందిస్తోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తోందని యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.గతంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు కొంత క్లిష్టంగా ఉండేవని, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలను మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశం ఏర్పడిందని వివరించారు. రోగి మోకాలి పరిస్థితిని బట్టి ముందుగానే శస్త్రచికిత్సను ప్రణాళికాబద్ధంగా నిర్వహించవచ్చని తెలిపారు.తాను ఇప్పటివరకు వెయ్యికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ వినయ్ కుమార్ వెల్లడించారు. శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగుల నుంచి సంతృప్తికరమైన స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న కామారెడ్డి ప్రాంతానికి చెందిన రాజారెడ్డి, అంతంపల్లికి చెందిన రాకేష్ తమ అనుభవాలను విలేకరులతో పంచుకున్నారు. డాక్టర్ వినయ్ కుమార్ తమకు శస్త్రచికిత్స నిర్వహించారని, ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవగలుగుతున్నామని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం తమ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని సంతోషం వ్యక్తం



చేశారు.మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు వైద్య నిపుణులను సంప్రదించి, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా తగిన చికిత్స పొందాలని డాక్టర్ వినయ్ కుమార్ సూచించారు. రోగి ఆరోగ్య పరిస్థితి, మోకాలి సమస్య తీవ్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన శస్త్రచికిత్స విధానాన్ని వైద్యులు నిర్ణయిస్తారని వివరించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ బండారు రాజాకి ఘనంగా ఆర్యవైశ్యుల సన్మానం..

సూర్యాపేట సెప్టెంబర్ 30.సూర్యాపేట జిల్లా కేంద్రంలోఇటీవలసూర్యాపేట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన బండారు రాజాని సూర్యాపేటఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున బుధవారం ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు మా శెట్టి అనంత రాములు జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రులు తప్పీ గాంధీ,కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ఆర్యవైశ్యులకు అజాతశత్రువుగా ఉంటూ, పార్టీలకు అతీతంగా, బండారు రాజా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.సూర్యాపేట ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ వారిసమస్యలు పరిష్కరించడానికి బండారు రాజా ఎంతో కృషి చేస్తారని తెలిపారు. లయన్స్ క్లబ్, వాసవి క్లబ్, జిల్లా, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభల్లో ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చారని కొనియాడారు.బండారు రాజా మునుముందు మరెన్నో పదవులు అలంకరించాలని పలువురు



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సూర్యాపేట ఆర్యవైశ్యులు వెంపటి సురేష్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, పోతుగంటి వెంకటేశ్వర్లు, యమ ప్రభాకర్,వెంపటి పురుషోత్తం, బిక్కు మల్ల ఉపేందర్ ,గుండా శ్రీధర్,కుక్కడపు శ్రీనివాస్,బ్రాహ్మణపల్లి సంతోష్,చల్లా సత్యనారాయణ,ఉప్పలంచు కృష్ణ, మహంకాళి ప్రణీత్, బెజగం ఫణి, పబ్బతి ప్రవీణ్, నవిలిపురి నరేందర్, తేరటపల్లి సతీష్, కొండ శ్రీనివాస్, వంగవీటి రమేష్ ,తప్పి అనిల్, బెలిదే శ్రీనివాస్, షీలా శంకర్, బెలిదే అశోక్, కొత్త వెంకటేశ్వర్లు, శ్రీరంగం రాము, యామా సంతోష్, తాటికొండ రంగారావు, గుండా కర్ణాకర్ ,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవాలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

### పారిశుధ్య కార్మికులకు పి.పి.ఈ. కిట్లు అందజేసి ఘన సన్మానం

చౌటుప్పల్, సెప్టెంబర్ 30 :చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్యపరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.చైర్‌పర్సన్ మొగు దాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య, ఆర్థిక భద్రత కల్పించే పీఎంజేజేవై (వ్యక్తిగత రక్షణపరికరాలు), పీఎంఎస్ బీవై వ్యక్తిగత రక్షణ పరికరాలు),వంటి బీమా పథకాలపై అవగాహ




న కల్పించారు.అనంతరం పట్టణ పరిశుభ్రతలోకీలకంగా పనిచేసు _న్న స్వచ్ఛ ఆటో డ్రైవర్లు,స్వచ్ఛ ఆటో సారథులు,వేస్ట్ పిక్కర్లు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు పి.పి.ఈ. కిట్లు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొగుదాలపావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు, వేస్ట్ పిక్కర్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్లుఅందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నా రు. విధి నిర్వహణలో వారి ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పి.పి.ఈ సేఫ్టీ కిట్లు ధరించిసురక్షితంగా విధులు నిర్వహించాలని,ప్రభుత్వం అంది స్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు,బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్,కౌన్సిలర్ హను మహమ్మద్, నాయకులు బత్తుల దాసు, దేప రాజు,డాక్టర్లు జయంత్ కుమార్,సౌజన్య,సిహెచ్ఓ కృష్ణ కుమార్,హెచ్ ఈ సాయి రెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో అంజయ్య, శానిటరీఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్లో 600 గొర్రెలు మృతి గొర్రెల కాపరునికి నష్టం కట్టించాలి



ఘట్కేసర్.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలు యాక్సిడెంట్‌లో 600గొర్రెలు ఒకేసారి చనిపోవడంచాలా బాధాకర మైనవిషయం రైలు యాక్సిడెంట్‌లో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే 60లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు ఆర్థికంగా నష్టపోయిన శేఖర్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ రాష్ట్రంలో కనీస భద్రత లేకుండా బ్రతుకుతున్న కుటుం బాలు గొర్రెల కాపరులే కుక్కల దాడిలో దొంగల దాడిలో యాక్సిడెంట్ల ద్వారా అనేక పిడుగుల ద్వారా గొర్రెలు మేకలు చనిపోవడమే కాకుండా కాపరులు కూడా చనిపోతున్నారు అందుకే ప్రభుత్వం గొర్ల మేకల పెంపకం దారుల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా ఈ విషయాన్ని చెప్పినం గొర్ల మేకలన్నింటికీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించాలి గొర్ల కాపులకి బీమా ఇన్సూరెన్స్ చేయించాలి లైఫ్ ఇన్సూరెన్స్ చేయించాలి మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలి ప్రమాదవశాత్తు చనిపోయిన కాబరికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క కాపర్ కి నెలకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలు యాదవులకు వర్తించే విధంగా చూడాలని జి.ఎం.పి.ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వా

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో...తక్కువ ప్రీమియం.. ఎక్కువ బీమా కవరేజ్

### ఖమ్మం ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ బానోత్ సునీత

గార్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అతి తక్కువ ప్రీమియంతో, ఎక్కువ ఇన్సూరెన్స్ కవరేజ్ పాలసీ కుటుంబానికి కొండంత రక్షణ ఉంటుందని ఖమ్మం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపిపీబి) మేనేజర్ బానోత్ సునీత పేర్కొన్నారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ భానోత్ పార్వతి హాథిరామ్ నాయక్ అధ్యక్షతన ఆమె పాల్గొని ప్రసంగిస్తూ యాక్సిడెంట్ పాలసీల ప్రాముఖ్యతను విశ్లేషణతో వివరించారు. ప్రమాదాలు అనేవి ఎవరికి చెప్పి రావని, రక్షణ రీత్య తప్పనిసరిగా ఎక్కువ ఇన్సూరెన్స్ కవరేజ్ పాలసీలు తీసుకుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇక్కడ ఏర్పాటు చేయటంపై కారణాన్ని వివరిస్తూ, పోస్ట్ ఆఫీస్ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాంకు ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ తక్కువ ప్రీమియంతో ఎక్కువ రక్షణ ఇచ్చే పాలసీపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల లోపు వయోపరిమితి ఉండాలన్నారు. పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ఓపెన్ చేయటం, అకౌంట్ వివరాలు తో కూడిన ఆ కార్డు ద్వారా ఫోన్ పే, గూగుల్ పే లకు ట్రాన్స్ యాక్షన్ తీసుకోవచ్చున్నారు. పాలసీదారుడు సంవత్సరానికి రూ, 749 కడితే రూ,15 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ ఉ ంటుందన్నారు. కేవలం రోడ్డు ప్రమాదాలే యాక్సిడెంట్లు కావని, ప్రమాదం అనేది ఏ రకంగా జరిగిన పాలసీదారులకు వర్తిస్తుందన్నారు. కీటకాలు పాముకాటు, విద్యుత్, తదితర ప్రమాదాల గూర్చి వివరించారు. యాక్సిడెంట్ ద్వారా



పాలసీదారునకు పక్షవాతం వచ్చిన ఇన్సూరెన్స్ కవరేజ్ ఉ ంటుందన్నారు. యాక్సిడెంట్ల ద్వారా శాశ్వత, పార్షియల్ డిజేబులిటీస్ కు సైతం ఇన్సూరెన్స్ పాలసీ కవరేజ్ వర్తిస్తుందన్నారు. అవగాహన కల్పించిన తదుపరి 18 మంది పాలసీదారులు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ జరీనా బేగం, కార్యదర్శి మధు నాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు భూక్య నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పూర్ణచందర్రావు, కోల కుమార్ గౌడ్, మల్లికార్జున్ పఠాన్ గార్ల పోస్టుమాస్టర్ నాగేశ్వరరావు బి పి ఎం ఎస్ లు ఎస్ కే జమీల, యాకూబ్ పాషా అరుణ్ అనూష బావు సింగ్ నవీన్ రాజేందర్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ..

హైదరాబాద్.. హైదరా బాదులోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలోనల్లగొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారైన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్. ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వ యం చేసుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఎంపిక చేసిన పార్టీ అధిష్ఠానా నికి,పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కి సర్వోత్తమ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి



నర్సయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి క్రిష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# గొట్టిపర్తిలో పోషణ మాస వారోత్సవాలు..

తుంగతుర్తి.సెప్టెంబర్ 30 ... తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తిగ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాస వారోత్సవాలను నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది,



గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల పాల్గొని చిన్నారులకు ముందుగా అక్షరభ్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పెరటి తోటలను ఏర్పాటు చేసుకుని ఇంటి వద్దే కూరగాయలు పండించుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. కూరగాయల్లో లభించే సూక్ష్మ పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో అవసరమని వివరించారు. గ్రామ మహిళలుగర్భిణీలు, పాలిచ్చే తల్లులు సాధారణం కంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తగిన మోతాదులో తీసుకోవాలని, తద్వారా తల్లితో పాటు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రజిత, లీల , బేగం, శాంతి, ఏఎన్ఎం స్వాతి, ఆశ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, తదితరుపాల్గొన్నారు.

# లక్ష్మణపురం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.. రుణమాఫీ అమలు చేయాలి**
**సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

నాంపల్లి, సెప్టెంబర్ 30 (జ్యోతి ప్రభంజనం): లక్ష్మణపురం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రుణమాఫీ అమలు చేయాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సందర్భంగా లక్ష మందితో నిర్వహించనున్న రైతు బహిరంగ సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామంలో రైతులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడమే మహాసభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నాంపల్లి మండల రైతాంగానికి ఎంతో కీలకమైన లక్ష్మణపురం ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం కారణంగా రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో సరైన ధరలు లభించక రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వమే పంటల కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. వర్షాభావం, నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి తగిన పరిహారం అందించాలని అన్నారు. రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయడంతో పాటు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించాలని, పంటల బీమాను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పశువులకు నీటి సౌకర్యం కల్పించడంతో పాటు సాగునీటి వనరులను పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, తాగునీరు, విద్యుత్, గిట్టుబాటు ధర, పంట నష్టం, రుణభారం తదితర సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై పోరాటాలను మరింత బలోపేతం చేసేందుకు అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల ప్రచార కార్యక్రమాలను గ్రామగ్రామాన విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 15 నుంచి 20 వరకు నల్లగొండలో జరిగే మహాసభలను, లక్ష మందితో నిర్వహించే రైతు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ ఎదుళ్ల సునీత, మండల కమిటీ సభ్యులు కొమ్ము ముఖేష్, కుందేళ్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషన్ అక్రమ చర్యలకు వ్యతిరేకంగా సీపీఎం నిరసన

**ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి**

ఎల్ బీ నగర్,, సెప్టెంబర్ 30 (జ్యోతి ప్రభంజనం): ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని, ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో రింగ్‌రోడ్డులోని మనసురాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కొత్త నిబంధనల పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల 50లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని విమర్శించారు. ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులు, పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగింపులు చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2023లో తీసుకొచ్చిన నూతన ఎన్నికల కమిషన్ చట్టంలోని నిబంధనలను తొలగించాలని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలను రూపొందించాలని కోరారు. ఎన్నికల కమిషన్ చర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని, ప్రజాస్వామ్య




పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బోడ సామేల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జరిగిన పరిణామాలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, పోలింగ్ శాతం వివరాలపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి బోడ సామేల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, రవీంద్ర శర్మ, సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి సీహెచ్ వెంకన్న, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సర్కిల్ కమిటీ సభ్యులు కొత్త గణేష్ గౌడ్, ఎం. వీరయ్య, భీమనపల్లి కనకయ్య, తిరుమల సంధ్య, ముషం నరహరి, బిట్రా మూర్తి, సుందర్, కాశయ్య, అంజి నాయక్, గోపి నాయక్, కే. రాములు, కృష్ణమూర్తి, రాధమ్మ, భీమనపల్లి రాణి, లక్ష్మణ్ నాయక్, రెడ్డమ్మ, కలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ చిన్నారులకు పోషకాహారం పంపిణీ

**సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కార్యక్రమం**

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (జ్యోతి ప్రభంజనం): సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఐఎస్ సదన్, సరస్వతి నగర్ డివిజన్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం పంపిణీ చేశారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగం మధుకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవలో నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



జిల్లా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోనూ సూద్‌ను కలిసిన భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు

**రక్తదాన, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చ**

ముంబై, సెప్టెంబర్ 30 (జ్యోతి ప్రభంజనం): ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనూ సూద్ను భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కురుమేటి నవీన్ ముంబైలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోనూ సూద్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టనున్న రక్తదాన, సామాజిక సేవా కార్యక్రమాలపై ఆయనతో చర్చించారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రక్తదాతలు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రక్తదాన సేవలను మరింత విస్తృతం చేయాలనే లక్ష్యాన్ని వివరించారు. భవిష్యత్తులో హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశానికి సోనూ సూద్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రక్తదాతలను సమన్వయం చేస్తూ అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా సమగ్ర సేవా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు డా. నవీన్ వివరించారు. అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై సోనూ సూద్ సానుకూలంగా స్పందించి అభినందనలు తెలిపినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రక్తదాన సేవలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలని అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. రక్తదాతలను ఏకం చేసి, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సకాలంలో రక్తం అందించడమే తమ అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని డా. కురుమేటి నవీన్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ నేతల సమావేశం

**పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులతో సమీక్షించిన యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి**

సైదాబాద్ (జ్యోతి ప్రభంజనం): ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ సుందర్ రెడ్డి పార్టీ నాయకులతో చర్చించారు. ఐఎస్ సదన్ 38వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డితో కలిసి యాకుత్‌పురా నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించి, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు నమోదుకు అర్హులైన వారిని గుర్తించి, నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంపై



చర్చించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, నర్సింగ్ రావు, సాయిబాబా, శ్రీనివాస్, ఐజాజ్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం సీనియర్ నేత పున్న శ్రీనివాసులుకు బాపూజీ పురస్కారం

ఎల్ బీ నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్:30: సమాజ సేవలో విశేష ప్రతిభ కనబరిచిన గడ్డిఅన్నారం డివిజన్‌కు చెందిన పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు పున్న శ్రీనివాసులు ప్రతిష్టాత్మక 'ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ' పురస్కారాన్ని అందుకున్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని.. హైదరాబాద్ రవీంద్రభారతి మినీ హాల్‌లో సోమవారం అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం అభ్యున్నతితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో శ్రీనివాసులు అందిస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు ఈ అవార్డును ప్రదానం చేశారు. సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బైరీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేపల్లి రవికుమార్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అలీ, నాట్యగురువు డాక్టర్ దుపర్తి అనిత, సామాజిక కార్యకర్త అశోక్ ఇందూపురి (షోలాపూర్) తదితరులు పాల్గొన్నారు.



printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com